ప్రజాశక్తి



సోమవారం 26 డిసెంబర్ 2022

5

కర్నూలు

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

కర్నూలు ఎంపీ, ఎమ్మెల్యేలు హాజరు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ పండును క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. కర్నూలునగరంతో పాటు ఆయా మండలకేంద్రాల్లో , గ్రామాల్లో చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు గురించి ప్రత్యే సందేశాలను ఎవాంగలిస్టులు, పాస్టర్లు వినిపించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. క్రైస్తవులకు రాజకీయ నాయకులు, ప్రజలు, అధికారులు, శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆయా చర్చిలను సందర్శించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఎంపి డాక్టర్ సంజీవ్‌కుమార్, ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఎంఎ.హఫీజ్‌ఖాన్, డాక్టర్ జె.సుధాకర్, మేయర్ బివై.రామయ్య, మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి.మోహన్‌రెడ్డి ఆయా చర్చిలను సందర్శించి క్రిస్టియన్లకు శుభాకంక్షలు తెలిపారు.

కర్నూలు నగరంలోని సిఎస్ఐ చర్చి , కోల్స్‌చర్చి , గుడ్‌షపర్డ్ చర్చి, ఎస్‌టిమేరీస్ చర్చి, ఆర్‌సిఎం చర్చి , స్టాంటన్ చర్చి , ఏలోహిమ్ చర్చి అలాగే పలుచర్చీలలో క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ నగర క్రైస్తవులనుద్దేశించి ప్రశాంగించారు. ఏలోహిమ్ చర్చి నందు కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ చేతుల మీదగా నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించారు. సంఘ కమిటీ సభ్యులు...ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతి స్వరూపుడైన యేసుక్రీస్తు జన్మదిన వేడుకలు నగరంలో అందరూ సంతోషంగా సుఖసంతోషలతో జరుపుకుంటు న్నారు. ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో సుఖసంతోషలతో మీ కుటుంబ సభ్యలందరి పై కూడా దీవెనలు కుమ్మరించాలని కోరుకుంటున్నానన్నారు. ప్రజల కోసం ఆయన మానవుడి రూపంలో పశువుల తొట్టిలో జన్మించినట్లు బైబిల్ వాక్యము తెలిపుతుందన్నారను. మనం యేసును అనుసరించాలన్నారు. అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు , మందోస్తే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, పాస్టర్లు



క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న క్రిస్టియన్లు

సి బెళగల్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

సి బెళగల్ : సి.బెళగల్‌లో ఆదివారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. చర్చికి క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాటలతో అలరించి ప్రార్థనలో ఏకీభవించి క్రీస్తు జననం గూర్చి ఒకరినొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాస్టర్ సొలొమోను ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలంలో ప్రతి గ్రామంలో పాస్టర్లు చర్చిలలో క్రిస్మస్ సందర్భంగా క్రీస్తు ప్రపంచ శాంతి సమాధానం కొరకు మనలో ఒకడిగా జన్మించేనని ప్రశాంగించారు. **తుగ్గలి :** మండల కేంద్రమైన తుగ్గలి, రాతన, పెండెకల్లు, ఎర్రగుడి, పెండెకల్లు, జొన్నగిరి తదితర గ్రామాలతో పాటు వివిధ గ్రామాలలో క్రిస్మస్ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. క్రీస్తు చేసిన భూలోకనికి వచ్చిన తీరును, అయన చూపిన శాంతి, సహనాన్ని గురించి పాస్టర్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు సువర్ణ రావు, సుధాకర్, భాగవంత్ దాస్, రాజు, సంఘపెద్దలు పాల్గొన్నారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్‌వి మోహన్ రెడ్డి



క్రిస్మస్ వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



ఎంపి, ఎమ్మెల్యేలను సన్మానిస్తున్న చర్చినిర్వహకులు



గంజాయిని ధ్వంసం చేస్తున్న పోలీసులు

రూ. 3.39 లక్షల విలువైన గంజాయి ధ్వంసం

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

ఆంధ్రప్రదేశ్ డిజిపి ఆదేశాల మేరకు జిల్లా ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ పర్యవేక్షణలో ఆదివారం భారీగా గంజాయిని ధ్వంసం చేసి నిప్పు అంటించి తగులబెట్టారు. ఈ సంధర్బంగా అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ డి.ప్రసాద్ మీడియాతో మాట్లాడారు. ఆదివారం కర్నూలు జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసుస్టేషన్ల పరిధులలో 12 కేసులలోని 67 మంది నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న 113 కేజీల (కేజీ విలువ 3 వేలు) గంజాయిని కర్నూలు నగర సమీపంలోని దిన్నేదేవరపాడు దగ్గర ఉన్న జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో ధ్వంసం చేశామన్నారు.

పెండింగులో ఉన్న ఈ ప్రాపర్టీ మొత్తాన్ని కోర్టు మెజిస్ట్రేట్ అనుమతితో ఎన్‌డిపిఎస్ ఆక్టు ప్రకారం ప్రోసీడింగ్స్ చేసి పంచనామా ప్రకారం గంజాయిని ధ్వంసం చేసి కాల్చారు. దహనం చేసిన గంజాయి విలువ రూ.3 లక్షల 39 వేలకు పైగా ఉంటుందన్నారు. జిల్లాలో గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక దృష్టి ఉంచామన్నారు. ఓ కమిటీని ఏర్పాటు చేసి ప్రత్యేక పోలీసు బృందాలతో స్లమ్ ఏరియాలతో పాటు కళాశాలల్లో విస్తృతంగా తనిఖీలు చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ డిఎస్‌పి శ్రీనివాసులు, సిఐలు ప్రసాద్, జాన్సన్, తబ్రేజ్ , శ్రీనివాసులు, శివశంకర్, ఎస్ఐలు ఉన్నారు.

సందడి చేసిన జబర్దస్త్ టీం

ప్రజాశక్తి - కర్నూలు కల్చరల్

సినీ, టీవీ, రంగస్థల నటులు ఆదివారం టిజివి కళాక్షేత్రంలో సందడి చేశారు. అధిక సంఖ్యలో హాజరైన ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించారు. కర్నూలు ఆత్మీయతకు మారు పేరని నిరూపించారని కళాకారులన్నారు. వినోదిని సినీరచయిత, దేవి ఆర్టిస్టు మురళి మాట్లాడుతూ వినోదం మనిషిలో ఉత్సాహాన్ని నింపుతుందన్నారు. అందుకు చమత్కార సంభాషణలు దోహదం చేస్తాయన్నారు. కర్నూలులో టిజివి కళాక్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి రావటం సంతోషంగా వుందన్నారు. టిజివి కళా క్షేత్రం అధ్యక్షులు పత్తిఓబులయ్య స్వాగతం పలుకుతూ రాష్ట్రంలోని ప్రముఖ కళాకారులను ఆహ్వానించి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. వినోదానికి చిరునామాగాగా మార్చటం తమ ధ్యేయమున్నారు. అనంతరం సినీ ఆర్టిస్టులను సత్కరించారు. అనంతరం వివిధ ప్రదర్శనలను ప్రదర్శిరిస్తూ, కడుపుబ్బా నవ్వించారు. కార్యమంలో సినీ హీరోయిన్ గీతా సింగ్ (కితకితలు) వినోదీని చిట్టిబాబు, మురళి ఆకట్టుకున్నారు. సభ్యులు కాంతారావు, యాగంటీశ్వరప్ప గురుమూర్తి, సంగా ఆంజనేయులు, వి.రాముడు, కెవి.సుబ్బారెడ్డి, జెఎన్ శేషయ్యలు పాల్గొన్నారు.



సందడి చేస్తున్న జబర్దస్త్ బృందం

పెన్షన్లను రద్దు చేయడం సరైంది కాదు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నిరుపేద వృద్ధాప్య,వితంతు పెన్షన్లను కొత్త సాకుల చూపి రద్దు చేయడం సరైనది కాదని ఆవాస్ కమిటీ నగర కార్యదర్శి ఇక్బాల్ హుస్సేన్, నగర నాయకులు మహమ్మద్ షరీఫ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. మూడునాగేళ్లనుంచి పెన్షన్లు ఇస్తూ వస్తున్న జగన్ ప్రభుత్వం జనవరి నుండి పెన్షన్లు పెంచి ఇస్తారని ఆశతో ఎదురుచూస్తున్న పెన్షన్ దారులకు కోత విధించడం వారి బాధలు వర్ణనాతీతమని వివరించారు. కొత్త సంవత్సరంలో జగనన్న జనవరి కానుక పేద వృద్ధుల వితంతుల పెన్షన్ రద్దు చేయడం చాలా బాధాకరమన్నారు.

నేను ఉన్నాను నేను విన్నాను అని మాట తప్పని మడమ తిప్పనని చెప్పిన సొల్లు కబుర్లు ఎక్కడ పోయాయయి అని ప్రశ్నించారు. అవ్వ తాతలకు ఇద్దరికీ పెన్షన్ ఇస్తానని చెప్పి నవరత్నాల్లో భాగంగా ఈరోజు ఉన్న పెన్షన్ రద్దు చేయడం హాస్యాస్పదం అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం గడపగడపకు వైసిపి ప్రభుత్వం పేరుతో ఎమ్మెల్యేలు, మంత్రులు తిరిగి చేసిన పని పేద వృద్ధుల వితంతుల పెన్షన్లు తీసివేయడం కోసమేనా ఈ పర్యటన అని వారు ప్రశ్నించారు. ఎమ్మెల్యేలకు కోట్లాది ఆస్తులు ఉన్నప్పటికీ శతకోటీశ్వర్లు ఉన్నప్పటికీ నెల నెలా జీతంతో పాటు సకల సౌకర్యాలు అనుభవిస్తున్న వైసిపి ప్రభుత్వానికి సిగ్గు లేకుండా కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందనో వంద గజాల ఇల్లు ఉందనో లేదా ఇతర సాకులతో పెన్షన్లు ఎలా రద్దు చేస్తారని ప్రశ్నించారు.

ముందు మీ ఎమ్మెల్యేల ,ఎంపీల జీతాలు సకల సౌకర్యాలు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే రద్దు చేసిన పెన్షన్లను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెన్షన్ దారులతోపాటు ఇతర ప్రజానీకాన్ని సమీకరించి వైసిపి జగనన్న ప్రభుత్వానికి రాజకీయ సమాధి చేస్తామని వారు హెచ్చరించారు.

ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ భరత్ అన్నారు. ఆదివారం సుందరయ్య స్ఫూర్తి కేంద్రం ఆధ్వర్యంలో కర్నూల్ నగరంలోని ఇందిరా గాంధీ నగర్ సుందరయ్య భవనం నందు రెగ్యులర్ మెడికల్ క్యాంప్ ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించారు. మెడికల్ క్యాంపులో డాక్టర్ భరత్, డాక్టర్ వినోద్, డాక్టర్ సంధ్య, డాక్టర్ పర్వీన్ పాల్గొన్నారు. 60 మంది బిపి షుగర్ పక్షవాతం మూర్చ వ్యాధికి సంబంధించిన పేషెంట్లకు ఉచితంగా డాక్టర్ కన్సల్టేషన్ , రూ.200 నెలలకు సరిపడా మందులను అందించారు.

ఈ మెడికల్ క్యాంపును ఉద్దేశించి డాక్టర్ భరత్ మాట్లాడుతూ ప్రతి రెండు నెలలకు ఒకసారి నిర్వహించే ఈ మెడికల్ క్యాంపును బిపి షుగర్ పక్షవాతం మూర్చ వ్యాధులకు సంబంధించిన పేషంట్లందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ప్రస్తుత సమాజంలో భారీగా వైద్య ఖర్చులు ఉన్నందువల్ల జివిఆర్ ఫౌండేషన్ సహకారంతో సుందరయ్య స్ఫూర్తి కేంద్రం వారు అతి తక్కువ ఖర్చులతో ప్రముఖులైన డాక్టర్ల చేత ఎలాంటి డాక్టర్ ఫీజులు లేకుండా పేషెంట్లకు రెండు నెలలకు సరిపడే అన్ని రకాల జనరిక్ మందులను కేవలం రూ.200 అందించడం అభినందనీయమని తెలిపారు.

ఈ రెగ్యులర్ మెడి కల్ క్యాంపును ప్రజలందరూ ఉపయోగించుకో వాలని కోరారు. సుందరయ్య స్ఫూర్తి కేంద్రం కన్వీనర్ శేషయ్య, నాయకులు రామాంజనేయులు, రంగ స్వామి, బసయ్య, హుస్సేనయ్య, హుస్సేన్ బాష, ఎల్లాగౌడ్, సుధాకరప్ప, శిరీష ప్రజా ఆరోగ్య వేదిక కన్వీనర్ ఖలీల్, నాయ కులు ప్రసాద్ శర్మ, ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ నాయకులు షేక్షావలి, రామసుబ్బయ్య పాల్గొన్నారు.



వైద్య సేవలందిస్తున్న డాక్టర్ వినోద్, డాక్టర్ భరత్

జాతీయ యోగ న్యాయనిర్ణేతలుగా ముంతాజ్, మునిస్వామి





ప్రజాశక్తి-కర్నూల్ స్పోర్ట్స్

యోగ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హర్యానా వేదికగా నేడు ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన జాతీయ స్థాయి న్యాయ నిర్ణేతల పరీక్షలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కర్నూలు జిల్లా నుండి ప్రముఖ యోగా గురువు ఎస్.ముంతాజ్ బేగం, కె.మునిస్వామి హాజరై పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, రాష్ట్రయోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్‌శెట్టి, అడ్వకేట్ శ్రీధర్ రెడ్డి, క్రీడాసంఘాల ప్రతినిధులు, కర్నూలు జిల్లా యోగా సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశాయి.



సమావేశలో మాట్లాడుతున్న పాండురంగ ప్రసాద్

ఉపాధ్యాయుల పట్ల చిన్నచూపు తగదు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉపాధ్యాయుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు తగదని ఎపిటిఎఫ్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం కర్నూలులో ఎపిటిఎఫ్ కార్యాలయంలో ఆ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు రంగన్న అధ్యక్షత వహించారు.. పాండురంగ వరప్రసాద్ మాట్లాడుతూ అనేక విద్యారంగ సమస్యలు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. ఉపాధ్యాయ బదిలీలలో అనేక అసంబద్ధాలు చోటుచేసుకున్నా యన్నారు. వాటిని సవరించుకోవటానికి అవకాశం కూడా ఇవ్వకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఉపాధ్యాయ సంఘాలతో చర్చలకు కూడా పిలవడం లేదన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి ఎన్.రవికుమార్ మాట్లాడుతూ 3,4,5తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేయటం వల్ల పేద మధ్యతరగతి వారికి ప్రాథమిక విద్యదూరం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఒకటో తేదీన జీతాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ రాబోయే కాలంలో ఉపాధ్యాయ సమస్యలపైన రాష్ట్రస్థాయి ఉద్యమాన్ని చేపట్టడానికి వెనకాడబోమని అన్నారు. ఈ సమావేశంలో,పూర్వ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘురామయ్య, పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శులు సుల్తాన్ హుస్సేన్ ,నరసింహులు, జిల్లా సబ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వాజ్ పాయ్‌కి ఘననివాళి

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్‌పాయ్ జన్మదిన వేడుకలను ఆదివారం పలుచోట్ల నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. కర్నూలులో అమ్మ వృద్ధాశ్రమంలో వృద్ధులతో జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కాళింగి నరసింహ వర్మ , కాశీవిశ్వనాద్ , అంబాలా ప్రభాకర్ రెడ్డి , యువమోర్చ జిల్లా అధ్యక్షులు తలారి సుధాకర్ , మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు మాలతీ , యువమోర్చ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసా ఆచారి , చేనేత సెల్ కన్వీనర్ చిలకల రాఘవేంద్ర, యువమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



భక్తులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు : ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైం : భక్తులకు ఏక్కడైనా సమస్యలుంటే పోలీసు వాట్సప్ నెంబర్ 7777877722 కు సమా చారం అందించాలని, మంత్రాలయంలో లాడ్జీ రూములకు అద్దె రేట్లు అధికంగా పెంచి భక్తులను ఇబ్బంది పెడితే సంబంధింత యాజమానుల పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. క్రిస్మస్ సెలవులు , న్యూ ఇయర్ సెలవులు రానునుండడంతో వారాంతాపు సెలవులు ఉండడంతో కర్ణాటక, తెలంగాణ , తమిళనాడు రాష్ట్రాల నుండి మం త్రాల యం రాఘవేంద్ర స్వామిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారని, మంత్రాలయం లాడ్జీ యజమానులు , మేనేజర్లు సిండికేట్ గా ఏర్పడి , ప్రభుత్వం నిర్ధారించిన రేట్ల కన్న అధిక మొత్తంలో రూమ్ బాడుగలను వసూలు చేస్తున్నారని తెలిసిందన్నారు. అంతేకాకుండా ప్రవేట్ లాడ్జీలలో రూములు ఖాళీగా ఉన్నప్పటి రూంలు అందుబాటులో లేవని తాత్కలికంగా డిమాండును సృష్టించి యాత్రికుల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారనే ఫిర్యాలు వచ్చాయన్నారు. ఎవరైనా హద్దు మీరి అధిక మొత్తంలో లాడ్జీల రుసుంను వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్‌పి హెచ్చరించారు.



సమాజ హితం కోరేది శతకసాహిత్యం

ప్రజాశక్తి-కర్నూలు కల్చరల్ :సమాజ హితువు కోరేది శతక సాహిత్య మని ఆచార్య గన్నమరాజు గిరిజామనోహర్ అన్నారు. కర్నూలు పింగళి సూరన తెలుగు తోటలో జరిగిన సాహిత్య సదస్సులో ఆయన ముఖ్యవక్తగా పాల్గొన్నారు. తొలుత కీర్తిశేషులు పండగసుబ్బారెడ్డి స్మారకోపన్యాసంలో వారికి నివాళ్లు అర్పించారు. జెఎస్ఆర్‌కె.శర్మ అధ్యక్షతన శతక సాహిత్య సదస్సు నిర్వహించారు. వరంగల్ నుంచి వచ్చిన గిరిజా మనోహర్ నన్నయకాలం నుంచి మొదలుకొని నేటి శతక సాహిత్యంలోని అనేక విషయాలను చర్చించారు. విలువలనందిస్తూ వెలువడు తోందన్నారు. లోకసామాన్య విషయాన్ని చెబుతూ అందులోని లోపాన్ని స్పష్టంగా కుండబద్దలు కొట్టినట్లు విప్పిచెప్పిన వేమన , సుమతీ తదితర అనేక శతకాలు సాధించిన సమాజికి ప్రయోజనం ఎంతో గొప్పదన్నారు. నేటి విద్యార్థిలోకానికి వ్యక్తిత్వ వికాసాన్ని అతిసులువుగా అందించేది శతకసాహిత్యమే అన్నారు. నేటి రచయితలు సంఘ సంస్కరణకు సహకరించే శతక రచనలు చేయాలన్నారు. నేటి ప్రముఖుల రచనల్లోని మేలిమి పద్యాలను ఆయన ఉదహరించారు. సదస్సులో వైద్యం వెంకటేశ్వరాచార్యులు శతక సాహిత్య పుట్టుక వికాసాన్ని గూర్చి తెలిపారు. శతావధాని మద్దూరి రామ్మూర్తి పాల్గొన్నారు. సదస్సుకు డాక్టర్ డి.పార్వతిదేవి సమన్వయకర్తగా వ్యవహరించారు. కళామిత్ర పురస్కారంగ్రహీత సుబ్బలక్ష్మమ్మను సత్కరించారు. ఎలమర్తి రమణయ్య, లక్ష్మయ్య, రమణమూర్తి, చంద్రమౌళిని, హైమావతి, సూర్యశ్రీ, హరిచంద్రారెడ్డి, సూర్యచంద్రారెడ్డి, ఎల్.ప్రసాద్, విద్యాధర్, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.



గన్నమరాజు గిరిజా మనోహర్‌ను సన్మానిస్తున్న వైద్యం వెంకటేశ్వరాచారులు తదితరులు

విభేదాలు పక్కన పెట్టి పార్టీ కోసం కష్టపడదాం : బివై రామయ్య

రాజీనామా నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్న చిప్పగిరి జడ్‌పిటిసి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

వర్గ విభేదాలు పక్కన పెట్టి పార్టీ బలోపేతం కోసం కష్టపడాలని వైసిపి జిల్లా అధ్యక్షులు బివై. రామయ్య సూచించారు. ఆదివారం మేయర్ క్యాంపు కార్యాలయంలో ఇటివల రాజీనామాకు సిద్ధపడ్డ చిప్పగిరి జడ్‌పిటిసి బి.విరుపాక్షి , ఆయన అనుచరులతో బివై.రామయ్య, వైసిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బివై.రామయ్య మాట్లాడుతూ స్థానికంగా కొన్ని సమస్యలు అన్ని పార్టీల్లో ఉంటాయని, వాటిలాగే చిప్పగిరి నాయకుల సమస్య ఒకటన్నారు. కొన్ని ఘటనలు చూసి ఆవేశంలో జడ్‌పిటిసి విరుపాక్షి రాజీనామాకు వెనుకాడబోమని మాత్రమే చెప్పారని, దీనిని ఆసరాగా చేసుకుని ప్రతిపక్ష పార్టీల నాయకులు వారికి అనుకూలమైన మీడియా ద్వారా ఏదేదో జరిగిపోతున్నట్లుగా హడావుడి సృష్టించారన్నారు. పార్టీ పెద్దల ద్వారా అందరిని త్వరలో ఒక్కతాటిపైకి తెస్తామన్నారు. జడ్‌పిటిసి విరుపాక్షి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖరరెడ్డికి తాను వీరాభిమానిని, అందుకే పార్టీ స్థాపించినప్పటి నుంచి ఆ కుటుంబంతోనే నడిచినట్లు పేర్కొన్నారు. గత స్థానిక ఎన్నికల ముందు తాను అడగక పోయినా, చిప్పగిరి మండల నాయకులు అభీష్టం మేరకు జడ్‌పిటిసి పార్టీ బీ ఫాం ఇచ్చిందని, తర్వాత ఇతర పార్టీల నాయకులతో మాట్లాడి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు విరుపాక్షి పేర్కొన్నారు. కొన్నాళ్ళుగా స్థానికంగా కొన్ని ఘటనలు బాధ కలిగించాయని, అందుకే ఇటివల రాజీనామా చేయడానికి వెనుకాడబోనని చెప్పానన్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బివై. రామయ్య ఫోన్ చేసి రమ్మన్నారని, తొందరపాటు వద్దని పార్టీ పెద్దలను కలిపించుకుని, సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీనిచ్చారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆలూరు ఎమ్మెల్యే టికెట్ ఎవరికి ఇచ్చినా భారీ మెజారిటీతో గెలిపిస్తామన్నారు. పదవి వ్యామోహం లేదని, పెద్దలు ఏం చెప్పినా చేస్తానని, అతిత్వరలో పార్టీ పెద్దలను కలుస్తానన్నారు.



మేయర్‌తో జడ్‌పిటిసి విరూపాక్షి, అనుచరులు



క్రీడాకారులతో అతిథులు, కోచ్‌లు, క్రీడాకారుల తల్లిదండ్రులు

రాష్ట్రస్థాయిలో జిల్లాకు గుర్తింపు తేవాలి

ప్రజాశక్తి-కర్నూలు స్పోర్ట్స్ : తైక్వాండోలో రాష్ట్రస్థాయి పోటీలలో కర్నూలు జిల్లాకు మంచి పేరు తేవాలని ప్రజాశక్తి మేనేజర్ టి.నరసింహా, ఎడిషన్ ఇన్‌ఛార్జి పానుగంటి చంద్రయ్య క్రీడాకారులకు సూచించారు. తైక్వాండో కోచ్ జి.షబ్బీర్‌హుస్సే ఆధ్యంలో శిక్షణ పొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల వీకర్ సెక్షన్ కాలనీ సుందరయ్య పార్కు ఆవరణలో అభినందన సభ ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ ఈనెల 15న జరిగిన ఎస్‌జిఎఫ్ఐ స్కూల్‌గేమ్స్ జిల్లా స్థాయి అండర్ 14, అండర్ 17 ఇయర్స్ విభాగంలో ఎంపిక పోటీల్లో గెలుపొంది పతకాలు సాధించి ఏడుగురు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం సంతోషించదగిన విషయమన్నారు. అండర్ 19 బాలికల విభాగంలో ఎం.మౌనిక , బాలుర విభాగంలోఎస్.ఫహీమ్ బంగారు పతకం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారన్నారు. అండర్ 19 విభాగం వారికి కడప జిల్లా రైల్వే కోడూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈనెల 26, 27, 28 తేదీల్లో పాల్గొననున్నారని తెలిపారు. 14 విభాగంలో జి.తోహిన్ , పవన్ వెంకటసాయి, జెస్సీ సిల్వర్ మెడల్ సాధించారు. అండర్ 17 బాలికల విభాగంలో సుగందిని, విజిత బంగారు పథకాలు సాధించారని, అండర్ 17 బాలుర విభాగంలో వికాస్‌రాజ్, టి.తరున్ బంగాలు పథకాలు సాధించారన్నారు. ఎస్.పవన్‌కుమార్ సిల్వర్ మెడల్ సాధించారన్నారు. అండర్ 14-17 విభాగంవాళ్లు నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో ఈనెల 28 నుంచి 30 వరకు జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరించారు. చదువుతోపాటు క్రీడలలో ప్రోత్సహిస్తున్న వారి అల్లిదండ్రులను అభినం దించారు. తైక్వాండో ఎన్ఐఎస్ కోచ్‌జి.షబ్బీర్ హుస్సేన్, సీనియర్‌కోచ్ కపిల్, ఎస్.సల్మాన్‌బాష, ఎన్.మద్దిలేటి. వీరేష్‌యాదవ్, రబ్బాని, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

యశోద హాస్పిటల్‌లో ఉచిత వైద్యశిబిరం

కర్నూలు హాస్పిటల్ : కర్నూలు గోల్డ్ మర్చంట్ వారి సహకారంతో ఆదివారం ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. కార్డియాలజి , ఆర్థోపెడిక్ పరీక్షలు చేశారు. బిపి, షుగర్ , ఇసిజి , టుడి ఎకో పరీక్షలు ఉచితంగా చేశారు. గుండే సంబంధితి, కీళ్ళ నొప్పులతో బాధపడుతున్న ప్రజలకు కార్డియాలజీ, ఆర్థోపెడిక్ డాక్టర్లు ప్రజల వైద్యసేవ లందించారు. సుమారుగా 200 మందికి ఉచిత మెడికల్ టెస్టులు నిర్వహిం చారు. గోల్డ్ మర్చంట్ అసోసిఎషన్ ప్రెసిడెంటే బిల్లకంటి రమణ మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్యానికి సంబందించి రెగ్యులర్ మెడికల్ చెకప్ చెయించుకుంటూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. యశోద హాస్పిటల్ హైటెక్ సిటీయాజమాన్యానికి , స్టాఫ్‌మెంబర్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు.





మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

బ్రిడ్జి నిర్మాణం కోసం సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

ప్రజాశక్తి - కౌతాళం

మండల పరిధిలోని భదినేహాలు గ్రామ సమీపంలో కంబలి తాత దర్గా వద్ద వంకపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమంను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు మల్లయ్య, మండల కన్వీనర్ ఈరన్న మాట్లాడుతూ ఈ బ్రిడ్జ్ కూలిపోయి మూడు సంవత్సరాల అవుతున్న పాలకులు అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. భదినేహాలు గ్రామం నుండి కుంటున హాల్ గ్రామానికి వెళ్లడానికి రాకపోకలు ఇబ్బందికరంగా మారిందన్నారు. ఆ గ్రామాల నుండి చదువుకోడానికి విద్యార్థులు రావడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే గ్రామస్తులు తమ పంట పొలాలకు వెళ్లాలన్న, పంటలు ఇంటికి తీసుకురావాలన్న వారి కష్టాలు ఎవరైనా తిరంగా ఉన్నాయన్నారు. ప్రజలు ఇన్ని ఇబ్బందులు పడుతున్న అధికారులు మాత్రం నిద్ర వస్తాను అన్నారు. ఇప్పటికైనా పాలకులు అధికారులు ప్రజా సమస్యలపై కళ్ళు తెరవకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉల్లిగయ్య, చాంద్, శంకర్, వలి, శంకర్, మా బాష కటిగా రాజా, తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవులకు టిడిపి అండ : మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

క్రిస్టియన్ల సంక్షేమానికి టిడిపి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి దోహద పడిందని ఆదోని మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మీనాక్షి నాయుడు తెలిపారు. ఆదివారం టిడిపి క్రిస్టియన్ సెల్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు పురస్కరించుకొని మీనాక్షి నాయుడు హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు మాట్లాడారు. జెరూసలేం యాత్రకు ఆర్థిక సాయం క్రైస్తవులకు క్రిస్మస్ కానుక కింద నిత్యవసర సరుకుల పంపిణీ జరిగిందన్నారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా క్రైస్తవులకు బ్యాంకు రుణాలు, ఇతర సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి బాటలు వేసిన ఘనత మాజీ సీఎం చంద్రబాబుకి దక్కుతుందన్నారు. క్రైస్తవుల ఆర్థిక అభివృద్ధి టిడిపితోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో క్రిస్టియన్ సెల్ నాయకులు అమర్ ప్రకాష్, విజయ్ రాజు,చిట్టిబాబు, చక్రి, జగదీష్, ఏసురత్నం, భరత్ ఉన్నారు.



కేక్ కట్ చేసిన మీనాక్షి నాయుడు

ఘనంగా కె.సి.తిమ్మారెడ్డి విగ్రహ ఆవిష్కరణ

ప్రజాశక్తి - హోళగుంద

మండలంలోని ఇంగలదహల్ గ్రామంలో ఆ గ్రామ అభివృద్ధి కారకులు, విద్యా ప్రధాత దేవరగట్టు ఆలయ కమిటీ మాజీ చైర్మన్, శ్రీశైల ఆలయ కమిటీ మాజీ చైర్మన్ జ్ఞాపకర్థం వారి కుటుంబ వారసులు ఆదివారం గ్రామంలో కె.సి.తిమ్మారెడ్డి విగ్రహ ప్రతిష్ఠ చేశారు. అంతకుముందు తిమ్మారెడ్డి యూత్ అసోసియేషన్ సభ్యులు వారిని బస్టాండ్ ఊరేగింపుగా తీసుకొచ్చారు. అనంతరం విగ్రహ ఆవిష్కరించారు. యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ గ్రామానికి తాము కూడా అన్ని విషయాలలో అండగా ఉండి, గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది అని తెలియజేశారు. గ్రామానికి ఒక గ్రంథాలయం ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డి కుమారుడు హైకోర్టు అడ్వకేట్ శివారెడ్డి, కె.విరభద్రారెడ్డి, అడ్వకేట్ కె.చంద్రకాంత్ రెడ్డి, కె.నాగేసేన రెడ్డి, కె.హరిక్రిష్ణ రెడ్డి, కె.రాఘవ రెడ్డి, ఎంపీటీసీ మల్లికార్జున, సర్పంచ్ భర్త వెంకటరామిరెడ్డి, ఎం.డి.హళ్లి సర్పంచ్ సుధాకర్ యూత్ అధ్యక్ష,కార్యదర్శిలు విరేష్,చంద్ర శేఖర్, కె.సి.తిమ్మారెడ్డి మెమోరియల్ పాఠశాల కరస్పాండెంట్ గౌస్,తిమ్మప్ప,గ్రామ పెద్దలు రంగారెడ్డి యూత్ సభ్యులు,విద్యార్థులు,గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.



కెసి తిమ్మారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

కౌతాళంపై ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ప్రత్యేక దృష్టి

కౌన్ బనేగా కన్వీనర్ ..!

సహకార సంఘం ఎవరికో..!



దేశాయి కృష్ణ,



ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



దాట్ల కృష్ణంరాజు

ప్రజాశక్తి - కౌతాళం

మంత్రాలయం నియోజకవర్గంలోని కౌతాళం మండలం రాజకీయంగా వైసీపీ పార్టీలో ఒక ప్రత్యేక స్థానం ఉంది. వై బాలనాగిరెడ్డి శాసన సభ్యులుగా గెలుపొంద డానికి మండలంలోని దేశాయి కృష్ణ, అత్రితనయ్ గౌడ్, విరుపాక్షప్ప, దాట్ల కృష్ణంరాజు, నాగరాజు గౌడ్, మహేందర్ రెడ్డి, ఏకామ్ రెడ్డి, మాబు సాబ్‌తో పాటు మరి కొంతమంది గ్రామ స్థాయి నాయకుల కృషి ఎంతో ఉంది. ఇలాంటి మండలంలో ఇద్దరు బలమైన మండల నాయకులు మృతి చెందడం జరిగింది. ఎమ్మెల్యే బాల నాగిరెడ్డికి గుండెకాయ లాంటి నాయకుడు దేశాయి కృష్ణ ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో మృతి చెందడం జరిగింది. మండలంలోని టిడిపికి బలంగా ఉన్న తుంగభద్ర తీరంలోని గ్రామాలలో చక్రం తిప్పగల ఏకైక మండల వైసిపి నాయకుడు విరూపాక్షప్ప కూడా కరోనాతో మృతి చెందడం జరిగింది. ఇద్దరు మృతి చెందడంతో వైసిపి పార్టీకి పెద్ద తీరని లోటుగా మిగిలింది. దీంతో ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి మండలంపై ప్రత్యేక దృష్టి సాధించినట్లు తెలుస్తుంది. వైసిపి పార్టీ అధికారంలో వచ్చినప్పటి నుండి మంత్రాలయం నియోజకవర్గంలో ఏకైక నామినేటెడ్ పోస్ట్ జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలలో ఒకటైన శ్రీ నరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి పాలక మండలిపై దృష్టి సారించారు. మండల నాయకులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రకారం మండల యువ నాయకులు నాగరాజ్ గౌడ్‌కు చైర్మెన్ పదవి కేటాయించడం జరిగింది. కొన్ని అనివార్య కారణాల ఆలస్యమైనా కూడా మంత్రాలయం నియోజకవర్గంలోని కోసిగి, పెద్దకడబూరు, మంత్రాలయం, కౌతాళం మండలాలలోని వైసిపి నాయకులకు పాలకమండలిలో అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పించడం జరిగింది. వైసిపి మండల కన్వీనర్‌గా, కౌతలం సహకార సంఘం అధ్యక్షులుగా కొనసాగిన నాగరాజు గౌడ్‌కు ఉరుకుంద ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పదవి దక్కడంతో, 'కౌన్ భనేగా వైసిపి మండల కన్వీనర్...!', కౌతాళం సహకార సంఘం అధ్యక్షులు పదవి ఎవరికి దక్కేనో అని మండలంలో చర్చ మొదలైంది. ఈ పదవులకు ఇప్పటికే పార్టీ నాయకుల్లో ఆశలు మొదలయ్యాయి. ఈ పదవులకు దాట్ల కృష్ణంరాజు, ఏకం రెడ్డి, దాట్ల సుబ్బరాజు, రాఘవేంద్ర రెడ్డి, గురునాథ్ రెడ్డి, దేశాయ్ ప్రహ్లాద చారి, అవతారం, అబ్దుల్ సమద్ పేర్లు చర్చకు వచ్చినట్లు తెలుస్తుంది. సహకార సంఘం అధ్యక్షులుగా సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి దాట్ల కృష్ణంరాజు, వైసిపి మండల కన్వీనర్‌గా దేశాయ్ ప్రహ్లాద చారికు దక్కే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఈ పదవులు కేటాయింపులు పూర్తి అయితే మండలంలో పార్టీ మరింత బలపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మండలంలో అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని, పదవులు కేటాయిస్తూ బాలనాగిరెడ్డి దృష్టి సారిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. వీరిలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆశీస్సులు ఎవరికి అందుతాయి వేచి చూడాల్సిందే..!

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణంలో క్రిస్మస్ సంబరాలు అంబరానంటాయి. చర్చిలో ప్రార్థన మందిరాలను రంగురంగుల కాగితాలతో ముస్తాబు చేసి విద్యుత్ దీపాలంకరణతో మెరిసేలా చేశారు. తెల్లవారుజామునుండే చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. మండగిరి బాల యేసు మందిరంలో ఫాదర్ కోలా విజయరాజు, ఆర్.సి.యం చర్చిలో ఫాదర్ జాన్ డేవిడ్, కలవరి కొండ పాస్టర్ ఆనంద్ రాజు,ఆధ్వర్యంలో వేరువేరుగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రీస్తు పుట్టుక లోకానికి వెలుగు అని వాక్య ఉపదేశం చేశారు. సిఎస్ఐ చర్చిలో ఎస్‌కేడి కాలనీ సిఎస్ఐ హోలీ ట్రినిటీ చర్చిలో పాస్టర్ రెవరెండ్ భాస్కర్ బాబు ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు. మానవ మనుగడకు ఆధ్యాత్మికత అవసరమన్నారు. ప్రస్తుత ఆధునిక పరిస్థితుల్లో పని ఒత్తిడి కారణంగా మనిషి ప్రశాంతత కోల్పోయి గజిబిజికి గురవుతున్నారన్నారు. దీనివల్ల మానసిక ప్రశాంతత కరువై మానసిక రుగ్మతలకు లోనవుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకొని కొంత సమయం ప్రార్థనలకు కేటాయించాలని వివరించారు. లోక మానవాళి పాప పరిహారార్థమై ఏసుక్రీస్తు సిలువలో మరణించాడని ఆయన బోధనలు ఆదర్శ నియమన్నారు. ప్రార్థనలకు హాజరైన ఆదోని ఎమ్మెల్యే తనయుడు జయ మనోజ్ రెడ్డి మాట్లాడారు. చర్చిల అభివృద్ధికి తమ వంతు సాయం అందిస్తామన్నారు. ఎప్పుడు తమకు అండగా ఉండాలని కోరారు. ప్రార్థనలో కట్టా స్వామి దాస్, డేవిడ్, జయచంద్ర, సన్నీ, ఫ్రాన్సిస్ ,తాయప్ప, ప్రతాప్ , విల్సన్ తదితరులు ఉన్నారు. **దేవనకొండ** : మండలంలోని తెర్నేకల్, పి కోటకొండ, దేవనకొండ, పాలకుర్తి, కరివేముల, ఈదులదేవర బండ తదితర గ్రామాల్లోని చర్చిలలో ఆదివారం క్రిస్మస్ వేడుకలను క్రిస్టియన్ సోదరులు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయా గ్రామాల్లో చర్చిలను విద్యుత్తు దీపాలతో ప్రత్యేకంగా అలంకరించుకున్నారు. చర్చిలలో బైబిల్ పఠనం చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బంధుమిత్రులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. **చిప్పగిరి :** మండలంలోని క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన చిప్పగిరి, నేమకల్లు ఎస్సీ కాలనీలో ఉన్న చర్చిల్లో, రామదుర్గం గ్రామంలో అధునాతన చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చిలను విద్యుత్ దీపక్వాంతులతో అలంకరించారు. **కోసిగి రూరల్ :** మండలంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కిస్మస్ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.



వాక్యోపదేశం చేస్తున్న పాస్టర్ భాస్కర్ బాబు



దేవనకొండలో..



కోసిగిలో..

క్రిస్మస్ సందర్భంగా కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి - గోనెగండ్ల

క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని గోనెగండ్ల మండల పరిధిలోని గాజులదిన్నె గ్రామంలో బివి మోహన్ రెడ్డి స్మారక కబడ్డీ పోటీలను మాజీ ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ముందుగా టిడిపి నాయకులతో కలిసి బివి మోహన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కబడ్డీ పోటీలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు క్రీడలను స్నేహపూర్వకంగా క్రీడా స్ఫూర్తితో ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నజీర్ సాహెబ్, సంజన్న, బేతాళబడేసా, కృష్ణమ నాయుడు, రమేష్ నాయుడు, రంగస్వామి నాయుడు, ఫక్రుద్దీన్, దేవదాసు, ప్రభాకర్ నాయుడు, చేపల చంద్ర, తదితరు లు పాల్గొన్నారు. **దేవనకొండ :** క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని ఎస్ఐ భూపాలుడు అన్నారు. ఆదివారం క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని మండలంలోని తెర్నేకల్ గ్రామంలో ఏబీఎం సంఘం, యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకొని రాణించాలన్నారు. జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు వివిధ గ్రామాల నుండి 25 జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సత్యారాజు, బహుమతి దాతలు నిర్వాహకులు చంటి, చిట్టిబాబు, పాల్గొన్నారు.



కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న జయ నాగేశ్వరరెడ్డి



కబడ్డీ పోటీలు ప్రారంభిస్తున్న ఎస్సై భూపాలుడు



సన్మానం చేస్తున్న సచివాలయం ఉద్యోగులు

ఎపిజిఎస్ఈ జిల్లా అధ్యక్షుడు శేఖర్‌కు అభినందనలు వెల్లువ

ప్రజాశక్తి - నందవరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘానికి అనుబంధంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ముగతి శేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం నందవరంలో అధ్యక్షుడు ఎన్నిక అయినందుకు సాటి సచివాలయం ఉద్యోగుల అభినందనలు తెలియజేశారు. శనివారం కర్నూలులో జరిగిన సమావేశంలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఆ సంఘ రాయలసీమ జిల్లాల కోఆర్డినేటర్ మాడుగుల రాజేష్ తెలిపారు. ఇందులో అధ్యక్షునిగా ముగతి శేఖర్, ప్రధాన కార్యదర్శిగా వీరేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలియజేశారు. అలాగే అసోసియేటివ్ ప్రెసిడెంట్‌గా కె. హరి కృష్ణ, వైస్ ప్రెసిడెంట్‌లుగా శశికళ, వెంకట సుబ్బరాయుడు, అరుణమ్మ, రవీంద్ర కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా షేక్షావలి, ట్రెజరర్‌గా చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మోహనాచారి, జాయింట్ సెక్రటరీలుగా హనుమంతు, విజయకుమార్, మధుమిత, శిల్ప, వెంకటేశ్వర్లు, సుధీర్, తరుణ్ కుమార్‌లు ఎంపికైనట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు శేఖర్ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతగా ఉంటానని, సచివాలయం ఉద్యోగులు ఎలాంటి సమస్య వచ్చినా వారి సమస్య పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉండి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం సచివాలయ ఉద్యోగులు సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన శేఖర్ కు సాటి సచివాలయ ఉద్యోగులు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

అభిమానం వెలకట్టలేనిది

: దాట్ల సుబ్బరాజు

ప్రజాశక్తి - కౌతాళం

పార్టీ కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు చూపిన ఆధార అభిమానులు వెలకట్టలేనివేని వైసిపి యువ నాయకులు దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. ఆదివారం తన పుట్టినరోజు సందర్భంగా అభిమానులు కార్యకర్తల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ అభిమానం పిలకట్టలేని అభిమానం అన్నారు. అభిమానులు కార్యకర్తలు దాట్ల సుబ్బారాజుకు పూలమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దాట్ల కృష్ణంరాజు, నాయకులు రాఘవేంద్ర రెడ్డి, భీమేష్ గిరి, ఉపేంద్ర, మోదిన్ తదితరులు పాల్గొన్నారు.



పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు

క్రికెట్ విజేత కెవిల్ లెవెన్




క్రీడాకారులకు నగదు అందజేస్తున్న వైకాపా నాయకులు

ప్రజాశక్తి - కోసిగి రూరల్

క్రిస్మస్ సందర్భంగా గ్లోబల్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీల్లో కెవిల్ లెవెన్ జట్టు విజేతగా నిలిచింది. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక రేణుక ఎల్లమ్మ గ్రౌండ్‌లో ఫైనల్ మ్యాచ్లో గ్లోబల్ ఇండియా, కెవిల్ లెవెన్ జట్లు తలపడగా కెవిల్ లెవెన్ జట్టు ఐదు వికెట్ల తేడాతో గెలిచి మొదటి విజేతగా నిలిచిన కెవిల్ లెవిన్ జట్టుకు మొదటి బహుమతి ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి రూ.20 వేలు, రెండో బహుమతి పోలీస్ విజయ్ కుమార్ 15 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసిపి మండల ఇన్చార్జి మురళీమోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఆటల్లో స్నేహభావంతో ఆడాలని క్రీడాకారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు నాడిగేని నరసింహులు, యంపీపీ పి.ఈరన్న,ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షుడు మహంతేష్ స్వామి,మాణిక్యరాజు,హెూళగుంద కోసిగయ్య ఉరుకుంద దేవస్థానం బోర్డు సభ్యులు బుళ్ళి నరసింహులు, పందికొన మారెప్ప, జంపాపురం బసిరెడ్డి, శివారెడ్డి, కాంట్రాక్ట్ నాగరాజు,పోలీసు విజయ్ కుమార్,అర్గనైజర్లు కృష్ణ,వసంత్,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వ ఉపాధ్యాయులను సన్మానం చేస్తున్న పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి - నందవరం

మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 1998- 1999 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. తోటి విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ కలిసి పాత జ్ఞాపకాలు ఒకసారి నెమరు వేసుకున్నారు. అలాగే పూర్వ విద్యార్థుల తమ పిల్లలతో కలిసి, విద్యార్థులు ఆటలు పోటీలను నిర్వహించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు గౌరవిస్తూ ఈ కార్యక్రమం చేయడం సంతోషకరం అన్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమకు విద్య నేర్పిన గురువులు జీవితంలో మర్చిపోకుండా మంచి విద్య అందించారని, వారి నేర్పిన విద్య ద్వారానే తాము ఈ స్థాయిలో ఉన్నామని, ప్రతి ఒక్క విద్యార్థి గురువును గుర్తించుకున్నప్పుడే చదువుకు సార్థకత అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గురువులు తెలుగు విశ్రాంత ఉపాధ్యాయులు తిప్పన్న, విశ్రాంత ప్రధానో పాధ్యాయులు సోమశేఖర్, హిందీ విశ్రాంత ఉపాధ్యాయురాలు కోటేశ్వరమ్మ, ఉపాధ్యాయులు ఉస్సేని, గిరి ప్రసాద్ లకు శాలువా కప్పి, మెమోంటోతో సన్మానించారు.

ఆటో బోల్తా వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండల పరిధిలోని గంజిహళ్లి గ్రామ రోడ్డుపై ఆటో బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. గంజిహళ్లి గ్రామానికి చెందిన ఉసేని తమ బంధువులకు అనారోగ్యంతో కర్నూలులో ఉండడంతో గ్రామస్తులు మరి కొంతమంది కుటుంబ సభ్యులతో ఆటోలో గంజిహళ్లి నుండి గోనెగండ్లకు వెళుతుండగా మార్గమధ్యంలో ఆటో అదుపుతప్పి బోల్తాపడడంతో ఉసేని అక్కడికక్కడే మృతి చెందాడు. ఉసేనికి భార్య, నలుగురు కుమార్తెలు సంతానం. సంఘటన స్థలాన్ని గోనెగండ్ల ఎస్ఐ తిమ్మారెడ్డి పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జగన్ పాలనలో రాష్ట్రం నాశనం : టిడిపి



మీనాక్షి నాయుడును సన్మానిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

పేద ముస్లింల వివాహాలకు చంద్రబాబు ఇచ్చిన దుల్హన్ పథకాన్ని నీరుగార్చారని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు పేర్కొన్నారు. ఆదివారం కాజీ పురలో ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెళ్లిళ్ల తిరిగి టిడిపి నాయకులు ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కాలనీ మహిళలు మాట్లాడారు. తాను అధికారంలోకి వస్తే దుల్హన్ పథకం కింద పేద ముస్లిం జంటకు రూ లక్ష ఇస్తామని చెప్పిన సీఎం జగన్మోహన్ రెడ్డి మాట మార్చారన్నారు. టిడ్కో గృహాలు పూర్తయిన ఇంతవరకు ఇవ్వలేదని నాయకుల దృష్టికి తెచ్చారు. పట్టణంలోని ఖాజీపుర ఆజంఖాజా దర్గాలో ఫాతేహా అనంతరం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో నాయకులు, క్లస్టర్ యూనిట్ సభ్యులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంటు మైనార్టీ సెల్ అధ్యక్షుడు అప్సర్ బాష, వార్డు నాయకుడు ఇక్బాల్, మహబూబ్ బాష, రసూల్, మాస్టర్, జాఫర్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అల్తాఫ్ హుస్సేన్, మాబాష, షాదుల్లా, సాహిద్ బాష, పీరా, సజ్జత్ హుసేన్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ, జయరామ్, సబ్బు, రామాంజి పాల్గొన్నారు. **కౌతాళం :** జగన్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో సర్వ నాశనం అయిందని మంత్రాలయం టిడిపి సీనియర్ నాయకులు ఉలిగయ్య పేర్కొన్నారు. ఇదే మీ కర్మ మన రాష్ట్రం కార్యక్రమం మండల పరిధిలోని గోతులదొడ్డి గ్రామంలో నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆదాయ వనరులు ఎన్నో ఉన్న వాటిని వినియోగంలో తీసుకురావడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈయన పాలన చూసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి కూడా ఏ సంస్థ కూడా ముందుకు రావడం లేదన్నారు. ఈ సమస్యలన్నీ తొలగిపోవా లంటే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పాలన రావాలని కోరారు. ప్రజలు కూడా టిడిపి పార్టీని ఆదరిస్తున్నారని రాబోయే ఎన్నికలలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయం అన్నారు. ఇది కార్యక్రమంలో గోవిందు, కృష్ణ, సిద్ధప్ప, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

కోసిగి రూరల్ : ఒక ఛాన్స్ పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని టిడిపి నాయకులు ఆర్లబండ సర్పంచ్ మజ్జిగ మల్లికార్జున, మజ్జిగ రామాంజనేయులు అన్నారు. ఆదివారం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పాలకుర్తి తిక్కరెడ్డి ఆదేశాల మేరకు ఆర్లబండ గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రాన్ని పూర్తిగా సర్వనాశనం చేశారని వైకాపా ప్రభుత్వంలో ప్రజలకు చేసింది ఏమీ లేదని, రాష్ట్ర ప్రభుత్వం దాచుకోవడం దోచుకోవడం తప్ప ప్రజలకు ఏమి చేయలేదని ఆరోపించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కౌతాళంలో..



ప్రజాసమస్యలను తెలుసుకుంటున్న నాయకులు

ఘనంగా అటల్ బిహారీ వాజ్‌పాయ్ జయంతి

ప్రజాశక్తి - ఆదోని

మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయ్ జయంతి, సుపరిపాలన దినోత్సవంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు పోలంకి రామస్వామి, బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టా రమేష్, ముస్లిం మతపెద్ద కతీసాబ్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన వైద్య శిబిరం నిర్వహించారు.జిల్లా ఉపాధ్యక్షులు మద్దిలేటి, జిల్లా కార్యదర్శి నాగరాజు గౌడ్, ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు మలేకర్ శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే శ్రీనివాసులు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మునిస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉరుకుంద గౌడ్, ఉపాధ్యక్షులు దేవేంద్ర, విజయ్, దీపక్ రాథోడ్, సంజయ్ పాండే, రామచంద్ర, ఆంజనేయులు, బాలాజీ ముఖేష్ పాల్గన్నారు.

ప్రేమ జంట ఆత్మహత్య

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

ఎమ్మిగనూరు మండలం పార్లపల్లి గ్రామం చెందిన కుమార్, కందనాతి గ్రామానికి చెందిన అనిత ప్రేమ జంట రైల్వే ట్రాక్‌పై పడుకుని ఆదివారం ఆత్మహత్య చేకున్నారు. వివరాల మేరకు.. రైలు ట్రాక్ కింద ఇద్దరూ పడుకొని ఉండడంతో రైలు వారిపై ప్రయాణం చేయడంతో అక్కడికక్కడే వారి తలలు వేరుగా తెగబడ్డాయి. వీరు రాయిచూరు సమీపంలో బ్రతకడానికి వలస వెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు.



ప్రేమ జంట (ఫైల్)

ఘనంగా శరణ రామలింగేశ్వర స్వామి ఆరాధన

ప్రజాశక్తి - హాలహర్వి

మండల కేంద్రమైన హాలహర్విలోని నిట్రవట్టి గ్రామంలో వెలసిన శ్రీ శరణ రామలింగేశ్వర స్వామి (తాత) 84వ పుణ్య ఆరాధన మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కర్నాటక, ఇతర ప్రాంతాల నుండి భక్తులు వచ్చారు.





ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

నంద్యాల వ్యవసాయ మార్కెట్‌ను

మిర్చి యార్డు మార్పునకు ప్రతిపాదనలు

- రైతులు మార్కెట్లను సద్వినియోగం చేసుకోవాలి
- వ్యవసాయ మార్కెట్ కమిటీ డిప్యూటీ డైరెక్టర్ ఎం.కల్పన

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

'నంద్యాల టెక్క వ్యవసాయ మార్కెట్ కమిటీని మిర్చి యార్డ్‌గా మార్చేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చినా రైతులు, కమీషన్ ఏజెంట్లు ముందుకు రావడం లేదు. ఫలితంగా మిర్చి యార్డు అమలు పురోగతి ముందుకు సాగడం లేదు. మిర్చి పంట సాగు కూడా నియోజకవర్గ పరిధిలో బాగా తగ్గింది. ఉన్న మిర్చి కోల్డ్ స్టోరేజ్‌లోనే రైతులు క్రయ విక్రయాలు నిర్వహించుకుంటున్నారు. యార్డుకు రావడం లేదు. కోల్డ్ స్టోరేజ్‌లకు అనుమతులు కోరిన వారికి మార్కెట్ యార్డు నుండి అనుమతులు కూడా ఇస్తాం' అని నంద్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డిప్యూటీ డైరెక్టర్ ఎం.కల్పన తెలిపారు. ఆదివారం ప్రజాశక్తితో ఆమె ముఖాముఖికి మాట్లాడారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీని నంద్యాలలో ఎప్పుడు స్థాపించారు..?

డిడి. ఎం.కల్పన : నంద్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీని 1970లో స్థాపించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ, నంద్యాలలో 2 మార్కెట్ యార్డులున్నాయి. టెక్కె మార్కెట్ యార్డు 15.54 ఎకరాల విస్తీర్ణంలో పూర్తిగా సిసి రోడ్లతో ఉంది. నూనెపల్లి మార్కెట్ యార్డ్ 8.59 ఎకరాల విస్తీర్ణంతో ఉంది.

నంద్యాల నియోజకవర్గంలో ఎక్కడెక్కడ మార్కెట్ కమిటీలు ఉన్నాయి..? వాటి నిర్వహణ ఎలా ఉంది..?

డిడి. ఎం.కల్పన : నంద్యాల నియోజకవర్గంలో నంద్యాల, గోస్పాడు రెండు మండలాలల్లో వ్యవసాయ కమిటీలున్నాయి. నంద్యాల టెక్కే మార్కెట్ యార్డ్ నాన్-ఫంక్షనల్ మార్కెట్ యార్డ్ (సీజనల్) నవంబర్ నుండి మార్చి వరకు పత్తి వంటివి అమ్మకాలు జరుగుతుంటాయి. నూనెపల్లి మార్కెట్ యార్డులో పాత మార్కెట్ యార్డులో పశువుల మార్కెట్ వంటి అన్ని మార్కెట్ కార్యకలాపాలు వారానికి రెండుసార్లు జరుగుతున్నాయి. మిగిలిన రోజుల్లో రైతులు అమ్ముడుపోని పశువులను తదుపరి మార్కెట్‌లో ఉంచుతున్నారు. నూనెపల్లి మార్కెట్ యార్డును రైతులు సద్వినియోగం చేసుకుంటున్నారు.

మిర్చి యార్డ్ ప్రతిపాదనలు పంపారు..! ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చాయా..?

డిడి. ఎం.కల్పన : ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చాయి. కానీ మిర్చి రైతులు, కమీషన్ ఏజెంట్లు ముందుకు రావడం లేదు. ట్రేడర్స్ అనుమతులు తీసుకోవాలని కూడా కోరాం. కమీషన్ ఏజెంట్లు, ట్రేడర్ల నుండి స్పందన కనపడడం లేదు..

కమీషన్ ఏజెంట్లు, ట్రేడర్ల నుండి స్పందన రాకపోవడానికి కారణం..!

డిడి. ఎం.కల్పన : మిర్చి సాగు పూర్తిస్థాయిలో తగ్గింది. దిగుబడులు రావడం లేదు. దీనికితోడు ప్రత్యామ్నాయ పంటల సాగు చేస్తున్నారు. ఇవే ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు.



వ్యవసాయ తనిఖీ కేంద్రాలు ఎన్ని ఉన్నాయి..?

డిడి. ఎం.కల్పన : రెండు తనిఖీ కేంద్రాలున్నాయి. నూనెపల్లె చెక్ పోస్టు, ట్యాంక్ బండ చెక్ పోస్టులున్నాయి.

వ్యవసాయ మార్కెట్ ఫీజు వసూలు లక్ష్యాలు, వసూలు వివరించండి..?

డిడి. ఎం.కల్పన : 2019 -20 నాటికి రూ.895.00 లక్షలు వసూలు చేయాలని లక్ష్యం పెట్టుకోగా.. రూ.805.79 లక్షలు వసూలు అయింది. అలాగే 2020-21 ఆర్థిక సంవత్సరానికి కోవిడ్ కారణంగా టార్గెట్ లేకపోయినప్పటికీ రూ.215.41 లక్షలు వసూలు అయింది. అలాగే 2021-22 సంవత్సరానికి రూ.887.36 లక్షలు టార్గెట్ కాగా రూ.529.73 లక్షలు వసూలు కాగా 2022-23 ఆర్థిక సంవత్సరానికి రూ.875.00 లక్షలు లక్ష్యం కాగా రూ.411.59 లక్షలు వసూలు అయింది.

చెక్ పోస్ట్‌ల నుండి ఫీజు వసూలు ఎలా ఉంది..?

డిడి. ఎం.కల్పన : నూనెపల్లె వద్ద ఉన్న చెక్ పోస్ట్ నుండి 2019-20 సంవత్సరానికి రూ.232.22 లక్షలు వసూలు అయింది. 2020-21 నాటికి రూ.2.56 కోట్ల వసూలయింది. అలాగే 2021-22కు రూ.232.77 లక్షలు, 2022-23 అనగా ఈ నెల 8వ తేది వరకు రూ.113.67 లక్షలు వసూలు అయింది. ట్యాంక్ బండ్ చెక్ పోస్ట్ నుండి 2019-20లో రూ.163.77 లక్షలు, 2020-21కు రూ.0.69 వేలు, 2021-22లో రూ.54.25 లక్షలు, 2022-23 అనగా ఈ నెల 8వ తేది నాటికీ రూ.43.57 లక్షలు వసూలు అయింది.



రాష్ట్రపతి పర్యటనకు ఏర్పాట్లు సిద్ధం

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్

ప్రజాశక్తి - శ్రీశైలం

భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము శ్రీశైలం పర్యటనకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి.నిశాంతిలతో కలిసి కలెక్టర్ ఎఎస్ఎల్ ట్రయల్ రన్ నిర్వహించి ఏర్పాట్లను పరిశీలిస్తూ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. నేడు శ్రీశైలం మహా పుణ్యక్షేత్రంలో భారత రాష్ట్రపతి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను సూచించారు. సున్నిపెంట హెలిప్యాడ్‌లో మూడు హెలికాప్టర్లు ల్యాండ్ అయ్యేలా చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. హెలిప్యాడ్‌లోని గ్రీన్ రూము, సేఫ్ రూమ్, విజిటర్స్ రూములను పరిశీలించి అక్కడున్న వైద్య నిపుణులతో కలెక్టర్ అత్యవసర మందులు, వైద్య పరికరాలపై ఆరా తీశారు. హెలిప్యాడ్ సమీపంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక టాయిలెట్లను పరిశీలించారు. శివాజీ స్ఫూర్తి కేంద్రంలో చెంచు విద్యార్థుల సుస్వాగత నృత్యం, చెంచులతో ముఖాముఖి కార్యక్రమాల ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రవీంద్రారెడ్డిని కలెక్టర్ ఆదేశించారు. శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని, ధ్యాన మందిరాన్ని సుందరీకరణ చేయాలని సంబంధిత కేంద్ర ఇన్చార్జి అధికారులను కలెక్టర్ సూచించారు. విధులు నిర్వహించే సిబ్బంది అందరూ తప్పని సరిగా మాస్కు ధరించి కోవిడ్ నిబంధనలను పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం టూరిజం ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన శిలాఫలకాలు, చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలిస్తూ ఆయా ప్రదేశాల్లో కేటాయించిన సిబ్బంది వివరాల జాబితాలను ఇవ్వాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్రపతి పర్యటించే ప్రదేశాల్లో ముమ్మర పారిశుధ్య చర్యలు చేపట్టాలని డిపిఒ, ఆత్మకూరు మునిసిపల్ కమీషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ భారత రాష్ట్రపతి పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. విధులు నిర్వహించే అధికారులు పోలీసు యంత్రాంగానికి సహకరించి ముందుగానే సంబంధిత ప్రదేశాలకు చేరుకోవాలన్నారు.



సూచనలు చేస్తున్న జిల్లా కలెక్టర్

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

జిల్లా వ్యాప్తంగా చర్చీలలో ప్రత్యేక ప్రార్థనలు
- క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు

నంద్యాల జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ పర్వదినాన్ని క్రైస్తవులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజాము నుండే చర్చీలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బనగానపల్లెలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తన నివాసంలో కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మకూరు పట్టణంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, సిపిఎం నాయకులు ఎ.రాజశేఖర్ రణధీర్, స్వాములు, రామ్ నాయక్, మహమ్మద్‌లు క్రైస్తవులకు చర్చిల వద్ద శుభాకాంక్షలు తెలిపారు. అవుకులో జడ్పిటిసి చర్చీలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. (వార్త 6లో..)



పాములపాడులో చర్చిలో క్రిస్మస్ వేడుకలు, పలు వేషధారణలతో మహిళలు, పురుషులు

27, 28న సిఐటియు జిల్లా 2వ మహాసభ

- జయప్రదం కోరుతూ విస్తృత ప్రచారం
- మహాసభల పోస్టర్ విడుదల

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలో ఈ నెల 27, 28 తేదీలలో జరుగనున్న సిఐటియు జిల్లా 2వ మహాసభ విజయవంతాన్ని కోరుతూ జిల్లా వ్యాప్తంగా ఆ సంఘం ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. బైకు ర్యాలీలు, సభలు సమావేశాలు నిర్వహిస్తూ జిల్లా మహాసభల విశిష్టతను కార్మిక వర్గానికి జిల్లా ప్రజలకు వివరిస్తున్నారు. సిఐటియు కార్మిక వర్గం ప్రయోజనాల కోసం చేసిన పోరాటాలను నాయకులు వివరిస్తున్నారు. నంద్యాల జిల్లా ఏర్పడిన తర్వాత నంద్యాల పట్టణంలో సిఐటియు జిల్లా రెండవ మహాసభలను జరుపుకోవడం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. మహాసభ విజయవంతం కోరుతూ ఆదివారం ఎన్జీవోస్ కాలనీలోని సిఐటియు కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు టి.మద్దులు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు డి లక్ష్మణ్, కె.మహమ్మద్ గౌస్, జిల్లా నాయకులు వి.బాల వెంకట్, వెంకట లింగం, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్యదర్శి భాస్కరాచారిలు గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ ఉదయం సిఐటియు జిల్లా కార్యాలయం నుండి టెక్కే మార్కెట్ యార్డ్ వరకు జరిగే ర్యాలీలో కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు వేలాదిగా పాల్గొనాలని కోరారు. అనంతరం టెక్కె మార్కెట్ యార్డులో జరిగే బహిరంగ సభలో ముఖ్య అతిథులుగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ.గఫూర్, రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి పాల్గొని ఉపన్యసిస్తారని తెలిపారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ గత మూడు సంవత్సరాల కాలంలో జరిగిన పోరాటాలను సమీక్షిస్తూనే, రాబోయే మూడు సంవత్సరాల కాలంలో జరపాల్సిన పోరాటాలకు దిశా నిర్దేశం జరగనుందని తెలిపారు. కార్మికులకు, ఉద్యోగులకు ఇచ్చిన హామీల నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైన ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున తీవ్రమైన వ్యతిరేకత ఉందని, ఈ క్రమంలో జరిగే ఈ జిల్లా మహాసభ ప్రాధాన్యత సంచరించుకుందని చెప్పారు. 28వ తేదీ 250 మంది సిఐటియు జిల్లా ప్రతినిధులు హాజరై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలపై తీర్మానాలు చేసి భవిష్యత్తులో ఉద్యమ పోరాటాలకు సిద్ధపడే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తారన్నారు. జిల్లా మహాసభకు కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. **బేతంచర్ల :** సిఐటియు జిల్లా 2వ మహాసభను జయప్రదం చేయాలని జిల్లా నాయకులు వైబి వెంకటేశ్వర్లు, వై.ఎల్లయ్య కార్మికులను కోరారు. సిఐటియు మహాసభ జయప్రదం కోరుతూ బేతంచెర్లలోని కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు ఎన్.బాలయ్య అధ్యక్షతన గోడపత్రికలను (మిగతా 6వ పేజీలో..)



మహాసభ పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు



బహుమతులు అందచేస్తున్న దృశ్యం

గ్రీన్ సొసైటీ సేవలు ప్రశంసనీయం : ఎంఇఒ

ప్రజాశక్తి - నంద్యాల

గ్రీన్ సొసైటీ సేవలు ప్రశంసనీయమని మహానంది ఎంఇఒ రామ సుబ్బయ్య తెలిపారు. ఆదివారం ఫరూక్ నగర్‌లోని శ్రీ శారదా విద్యాపీఠంలో గ్రీన్ సొసైటి గౌరవాధ్యక్షులు శ్రీనిధి రఘువీర్, అధ్యక్షులు దండు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రీన్ సొసైటి 8వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅధిదులుగా మహానంది మండల విద్యాధికారి రామసుబ్బయ్య, యం.తిమ్మాపురం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కె.లక్ష్మణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ అందరికీ విద్య, పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా సొసైటీ చేస్తున్న పలు కార్యక్రమాలు ప్రశంసనీయంగా ఉన్నాయని అన్నారు. ప్రిన్సిపాల్ కె. లక్ష్మణరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టడం, రక్తదానం, గ్రామీణ ప్రాంత విద్యార్థులలో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించటం, వారిలోని ప్రతిభను వెలికితీయటం వంటి సేవలు గ్రీన్ సొసైటిని సమాజానికి చేరువ చేస్తున్నాయనిపేర్కొన్నారు. యువత విజయపథం వైపు నడవాలన్న సందేశాన్ని నీలకంఠమాచారి, మాబుబాష, కొప్పుల ప్రసాద్‌లు తమ కవితల ద్వారా వినిపించారు. ఇటీవల జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా యం.తిమ్మాపురం ఆదర్శ పాఠశాలలో గ్రీన్ సొసైటి నిర్వహించిన గణిత ప్రతిభా పరీక్షలు, క్విజ్ , గణిత నమూనా పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జ్ఞాపిక, ప్రశంసాపత్రాలను అందించి అభినందించారు. గ్రీన్ సొసైటి సభ్యులు శివకుమార్, సంతోష్, కిరణ్, సాయినాథ్, భవాని,శేషఫణి, రామసుబ్బారెడ్డి, రామసుబ్బయ్యలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రీన్ సొసైటి సభ్యులు అన్నెం శ్రీనివాసరెడ్డి, నీలం వెంకటేశ్వర్లు, శోభన్ బాబు, సాంబశివారెడ్డి చంద్రమౌళీశ్వర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

31 నుండి మద్దిలేటి స్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచెర్ల మండలంలో వెలసిన మద్దిలేటి స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు ఈనెల 31వ తేదీ నుండి 2023 జనవరి 2వ తేదీ వరకు జరగనున్నాయి. ఆదివారం ఈవో పాండురంగారెడ్డి ఆలయ చైర్మన్ బి. సీతారామ చంద్రుడు మాట్లాడుతూ మద్దిలేటి స్వామి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ప్రతి ఏటా ముక్కోటి ఏకాదశి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా జరుపుతామని, మూడు రోజులపాటు ఎద్దుల పందాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాటసాని

ప్రజాశక్తి - బనగానపల్లె

ప్రజాశక్తి 2023 బనగానపల్లె నియోజకవర్గం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆవిష్కరించారు. ఎమ్మెల్యేతో పాటు వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, ప్రజాశక్తి నంద్యాల డివిజన్ ఇంచార్జి మల్లికార్జున, వైసిపి నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి, సయ్యద్ సజ్జాత్ హుస్సేన్, రామతీర్థం సర్పంచ్ సురేష్ నాయుడులు ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె, కొలిమిగుండ్ల, సంజామల, విలేకరులు మద్దయ్య, చంద్రశేఖర్, శ్రీనివాసులు, సురేష్ లింగాధర్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



తీర్థప్రసాదాలు అందజేస్తున్న దృశ్యం

మహానంది క్షేత్రంలో ఐఎఫ్ఎస్, ఐపిఎస్ అధికారులు

ప్రజాశక్తి - మహానంది

మహానంది క్షేత్రాన్ని ఐఎఫ్ఎస్, ఐపిఎస్ ఇద్దరు అధికారులు ఆదివారం దర్శించుకున్నారు. ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీ ఆఫ్ ఫారెస్ట్ అధికారి ఏకే నాయక్, గుజరాత్ క్యాడర్‌కు చెందిన ఐపిఎస్ అధికారి అనిల్ యాదవ్‌లకు ఆలయ ఇన్స్పెక్టర్ నీలకంఠ రాజు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వారు మహానంది క్షేత్రంలో స్వామి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు వారిని దుశ్శాలువతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో మహానంది ఫారెస్ట్ డిఆర్ఒ సుబ్బయ్య, వేద పండితులు రవిశంకర్, అవధాని నాగేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు మహాసభలో గుంపుల వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - పగిడ్యాల

విజయవాడలో ఈ నెల 23, 24న పివి నరసింహారావు వేదికలో జరిగిన 5వ ప్రపంచ తెలుగు మహా సభలలో పగిడ్యాల మండలానికి చెందిన దళిత రత్న రచయిత, సీనియర్ జర్నలిస్టు, ఎస్ఆర్‌బిసిలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న గుంపుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. మహా సభలో ప్రత్యేక కవి సమ్మేళనంలో ఆయన పాల్గొని 'సమాజంలో తరతరాలుగా కొనాసాగుతున్న కుల అసమానతలపై 'హెచ్చరిక' అనే కవితను చదివి ప్రశంసలు అందుకున్నారు. తెలుగు మహా సభలకు హాజరైన ఎంతోమంది కవులు, రచయితలు గుంపుల వెంకటేశ్వర్లును అభినందించారు. అనంతరం గుంపుల వెంకటేశ్వర్లు మాట్లాడారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 7 దశాబ్దాలు అవుతున్నా దళితులు అంటరానితనానికి, వివక్షతకు గురవుతూనే ఉన్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రెండు గ్లాసుల విధానంతో దళితులు అవమానాలకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో దళితులకు దేవాలయాల్లో ప్రవేశం లేదని పేర్కొన్నారు.



ప్రపంచ తెలుగు మహాసభలో కవితను చదువుతున్న గుంపుల వెంకటేశ్వర్లు

చాగలమర్రిలో ట్రాఫిక్ రద్దీ

- ఇబ్బందుల్లో వాహనదారులు, ప్రయాణికులు

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రిలోని ప్రధాన రహదారిలో నిత్యం ట్రాఫిక్‌తో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ముత్యాలపాడు బస్టాండు నుంచి పెద్దమకానం వరకు రహదారి ఇరుకుగా ఉండటంతో భారీ వాహనాలు వచ్చిన ప్రతి సారీ గంటల తరబడి ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. ముత్యాలపాడు బస్టాండులో కొద్దిమేర , పెద్దమకానం నుంచి విద్యుత్తు ఉపకేంద్రం వరకు రహదారిని వెడల్పు చేశారు. పట్టణంలో బసవన్న కట్ట నుంచి పెద్దమకానం వరకు రహదారి వెడల్పు పట్టించుకోక పోవడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది.



నిలిచిన వాహనాలు

ఆలిండియా బంజారా సేవా సంఘం

రాష్ట్ర అధ్యక్షులుగా ఎస్.వెంకట రమణ నాయక్

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె నియోజకవర్గంలోని అవుకు గ్రామానికి చెందిన ఎస్.వెంకటరమణ నాయక్ ఆలిండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఆదివారం కడప నగరంలోని వైయస్సార్ ఆడిటోరియంలో ఆలిండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. సంఘం జాతీయ నాయకులు కొర్ర జగన్నాథ రావు, రిటైర్డ్ అడిషనల్ డీజీపీ డీ.టి.నాయక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో అవుకు గ్రామానికి చెందిన ఎస్. వెంకట రమణ నాయక్‌ను రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకట రమణ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర అధ్యక్షుడుగా నియమించిన కమిటీ సభ్యులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బంజారాల జాతి సమస్యలపై పోరుబాట చేపట్టి, జాతి శ్రేయస్సు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. బంజారా సేవా సంఘాన్ని రాష్ట్రంలో మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. అన్ని జిల్లాలలో కమిటీలను ఏర్పాటు చేసి బంజారాల సమస్యల పరిష్కారానికి పోరాడుతామని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



వెంకటరమణ నాయక్



ఆలిండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన వెంకటరమణా నాయక్‌ను సన్మానిస్తున్న సుగాలీలు


సుమిత్ర మృతదేహం

గల్లంతైన సుమిత్ర మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు మండలంలోని కెసి కెనాల్‌లో శుక్రవారం భార్యాభర్తలు గల్లంతైన ఘటనలో ఆదివారం ఉదయం భార్య సుమిత్ర మృతదేహాలు లభ్యమైంది. పోలీసులు సుమిత్ర మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆమె భర్త నరసింహ చారి శనివారమే లభ్యమైన విషయం విధితమే. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ హత్య

ప్రజాశక్తి - మహానంది

మండలంలోని గోపవరం గ్రామంలో నాగేశ్వరమ్మ(45)ను వ్యక్తి కత్తితో దాడి చేసి హత్య చేసినట్లు మహానంది పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నాగేశ్వరమ్మ ఇంటి వద్ద చిన్న సమస్య తలెత్తడంతో వాగ్వాదం జరిగింది. ఆ సందర్భంలో మద్దిలేటి కత్తితో ఆమెపై దాడి చేశాడు. దీంతో గాయపడిన నాగేశ్వరమ్మను చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుండి కర్నూలు సర్వజన వైద్యశాలకు తరలించగా కోలుకోలేక మృతి చెందింది. హతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడికి సంబంధించిన సంఘటనలో నిందితుడు మద్దిలేటి కూడా గాయపడినట్లు పోలీసులు పేర్కొన్నారు. గాయపడిన వ్యక్తి ఫిర్యాదు చేయడానికి ఒప్పుకోలేదని పోలీస్ వర్గాలు పేర్కొన్నాయి.

నేడు స్పందన కార్యక్రమం రద్దు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నేడు భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్మ శ్రీశైలం పర్యటన సందర్భంగా సోమవారం నంద్యాల జిల్లా కేంద్రంలో జరిగే స్పందన కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా ప్రజలు వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కేంద్రానికి రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అన్ని మండల, నియోజకవర్గ, డివిజన్ కేంద్రాల్లో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించే స్పందన కార్యక్రమం సోమవారం యథాతథంగా జరుగుతుందని పేర్కొన్నారు.

విద్యుత్ ప్రయివేటీకరణను ఉపసంహరించుకోవాలి

- ఆవాజ్ కమిటీ జిల్లా కన్వీనర్ ఎస్.మస్తాన్‌వలి

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విద్యుత్ ప్రైవేటీకరణ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆవాజ్ కమిటీ జిల్లా కన్వీనర్ ఎస్.మస్తాన్‌వలి ఆదివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రాలతో చర్చించకుండానే ఈ నిర్ణయం తీసుకోవడం కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ వైఖరికి నిదర్శనమన్నారు. ఈ బిల్లు చట్టం అయినందున రాబోయే రోజుల్లో విద్యుత్తుపైన రాష్ట్రాలకు ఎటువంటి హక్కులు ఉండవని, ఉద్యోగులకు భద్రత ఉండదని, కార్మికులకు ఉపాధిపై ప్రభావం చూపుతుందని తెలిపారు. కొత్త ఉద్యోగాలు రావని, నిరుద్యోగం పెరుగుతుందని, ప్రజలపై కరెంటు చార్జీల భారం పెరుగుతుందని పేర్కొన్నారు. రైతులకు, దళితులకు సబ్సిడీలు ఉండవన్నారు. రైతులకు, ప్రజలకు, కార్మికులకు, ఉద్యోగులకు, నిరుద్యోగులకు అందరికీ నష్టం చేకూరుస్తున్న విద్యుత్ ప్రయివేటీకరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.

వాలంటీర్ పోస్టులకు దరఖాస్తు

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కొలిమిగుండ్ల మండల పరిధిలో నాలుగు వాలంటీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటికి దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో సుబ్బరాజు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కొలిమిగుండ్ల సచివాలయంలో 2 (బిసిలకు), బి.ఉప్పలూరు సచివాలయంలోని ఎర్రగుడి గ్రామ పంచాయతీ-1 (బిసిలకు), చింతలాయపల్లి గ్రామ సచివాలయంలో 1 (బిసిలకు) కేటాయించినట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన యువతీ యువకులు ఈ నెల 26, 27వ తేదీల్లోగా ఆన్‌లైన్లఓ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.


పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సిపిఐ నాయకులు

అనారోగ్యంతో సిపిఐ నాయకులు కొత్తూరు మృతి

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని ఈద్గా నగర్‌కు చెందిన సిపిఐ నాయకులు కొత్తూరు (60) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. విషయం తెలిసిన సిపిఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి, జిల్లా రైతు సంఘం సమితి సభ్యులు పెద్దన్న, నాయకులు ఇమామ్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎరుకలి శివలు కొత్తూరు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి మాట్లాడుతూ కొత్తూరు పేద ప్రజల సమస్యల కోసం ఎన్నో పోరాటాలు చేశారని కొనియాడారు. సిపిఐ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. కొత్తూరు కుటుంబానికి పార్టీ తరఫున అండగా ఉంటామని తెలిపారు.

త్రుటిలో తప్పిన రెండు వేర్వేరు ప్రమాదాలు

ప్రజాశక్తి - రుద్రవరం

మండల కేంద్రం రుద్రవరంతో పాటు బి.నారెడ్డిపల్లి గ్రామ సమీపంలో ఆదివారం జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాలు తృటిలో తప్పిపోయాయి. వివరాలు.. రుద్రవరం గ్రామానికి చెందిన కొందరు రైతులు వరి ధాన్యమును గోనె సంచుల్లో నింపుకొని కొండమాయపల్లె వైపు నుంచి రుద్రవరం వైపు వస్తుండగా పడమట వీధి సమీపంలో ట్రాక్టర్ అదుపుతప్పి రోడ్డు వైపునకు వాలిపోవడంతో డ్రైవర్ చాకచక్యంగా ట్రాక్టర్ ఆపి గ్రామస్తుల సహాయంతో ట్రాక్టర్ ను బయటకు తీయించారు. అలాగే బి.నారెడ్డిపల్లి గ్రామ సమీపంలో రైతు నాగశేషు పొలంలో ట్రాక్టర్‌తో దమ్ము చేసి ఇంటికి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు రోడ్డు నుంచి సైడ్ గుంతల్లోకి వెళ్లడంతో డ్రైవర్ చాకచక్యంగా కిందకు దిగి ప్రమాదం నుంచి బయటపడ్డాడు. గ్రామ రైతులు గమనించి ట్రాక్టర్ బయటకు తీయించారు.



27, 28న సిఐటియు జిల్లా 2వ మహాసభ

(5వ పేజీ తరువాయి..) విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎస్ఏ.కలాం, బాబి, భాస్కర్, నాగరాజు, రాజబాబు, మోహన్, రామాంజనేయులు, చిన్నబి, రవికుమార్, నరసింహ తదితరులు పాల్గొన్నారు. **ప్యాపిలి :** నంద్యాలలో ఈ నెల 27, 28వ తేదీలలో జరుగు సిఐటియు నంద్యాల జిల్లా రెండవ మహాసభలను జయప్రదం చేయాలని డోన్ మండల అధ్యక్షులు రామాంజనేయులు, నాయకులు రహమాన్‌లు కోరారు. ఆదివారం జిల్లా మహాసభల గోడ పత్రికలను వారు విడుదల చేశారు. కార్యక్రమంలో సిఐటియు సహాయ కార్యదర్శులు చెన్నయ్య, ఇలియాజ్, కోశాధికారి రవికుమార్, శ్రీనివాసులు, విజయ్, నాగేంద్ర, జాఫర్ తదితరులు పాల్గొన్నారు. **శ్రీశైలం :** సిఐటియు నంద్యాల జిల్లా 2వ మహాసభను జయప్రదం చేయాలని జిల్లా నాయకులు మునిపాటి చిన్న మారెన్న కోరారు. శ్రీశైలంలో హమాలీ వర్కర్స్ యునియన్ సమావేశం మండల సహాయ కార్యదర్శి యం.మల్లికార్జున అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27,28 తేదీలలో నంద్యాలలో జరిగే సిఐటియు జిల్లా రెండోవ మహసభకు కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయ్యాలని కోరారు. కార్యక్రమంలో మణి, వేంకటేశ్, నాగేశ్వరరావు, ప్రభాకర్, వెంకటస్వామి, నారాయణ, ఆవులయ్య, రంగస్వామి, చిన్న వెంకట నారాయణ, వెంగయ్య, ఆంజనేయులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :**: ఈ నెల 27, 28 తేదీల్లో నంద్యాలలో జరుగుతున్న సిఐటియు జిల్లా రెండవ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా నాయకులు రణధీర్, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, మండల కార్యదర్శి భాస్కర్‌లు కోరారు. పట్టణంలోని సుదర్శన వర్మ భవనంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఇస్మాయిల్, రైట్ భాష, గణపతి, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** నంద్యాల జిల్లా కేంద్రంలో జరిగే సిఐటియు జిల్లా 2వ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ మండల కార్యదర్శి రత్నమయ్య, సిపిఎం నాయకులు, వైఎస్ఆర్ కార్మిక సంఘం నాయకులు, ట్రేడ్ యూనియన్ నాయకులు గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి రత్నమయ్య మాట్లాడుతూ కార్మిక కర్షక అసంఘటిత కార్మికుల కోసం నిరంతరం పోరాటం చేసే సిఐటియు జిల్లా 2వ మహాసభకు కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జయన్న, శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


బండి ఆత్మకూరులో మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు


బేతంచర్లలో మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు


ప్యాపిలిలో మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు


శ్రీశైలంలో మాట్లాడుతున్న నాయకులు


ఆత్మకూరులో మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

5 నుండి నాటక, సాహితీ ఉత్సవాలు

- ప్రతిష్టాత్మక ప్రతిభామూర్తి పురస్కారాల ప్రదానం

- సాహితీ, నాటక ఉత్సవాల నిర్వాహక కమిటీ సమీక్ష సమావేశం


మాట్లాడుతున్న నిర్వాహక కమిటీ గౌరవ చైర్మన్, చైర్మన్‌లు

ప్రజాశక్తి - నంద్యాల

అజో విభో కందాళం ఫౌండేషన్, నంద్యాల కళారాధన సాంస్కృతిక సంస్థ సంయుక్త నిర్వహణలో 30వ వార్షిక తెలుగు రాష్ట్రాల నాటక, సాహితీ సాంస్కృతిక ఉత్సవాలను 2023 జనవరి 5, 6, 7, 8వ తేదీలలో నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్లో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక మధుమణి నర్సింగ్ హోమ్ హాల్లో నిర్వహించిన నిర్వాహక కమిటీ సమావేశంలో నిర్వాహక కమిటీ గౌరవ చైర్మన్, కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, నిర్వాహక చైర్మన్, కళారాధన ప్రధాన కార్యదర్శి, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ కళారాధన నాటక విభాగ కార్యదర్శి, సినీ, టీవీ నటులు ఎస్ఆర్ఎస్ ప్రసాద్ ఏర్పాట్లను సమీక్షించి వివిధ బాధ్యతలను కమిటీ సభ్యులకు కేటాయించారు. అనంతరం పాత్రికేయులతో డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ జనవరి 5, 6, 7వ తేదీలలో సాయంత్రం 6 గంటల నుండి రెండు తెలుగు రాష్ట్రాల నుండి ప్రత్యేక పరిశీలనలో ఎంపిక చేసిన అత్యంత ఆసక్తికరమైన ఏడు సాంఘిక నాటికల ప్రదర్శనలు ఉంటాయని చెప్పారు. 5న మినిస్టరోత్తుండు, తెల్ల కలువ నల్ల కోయిల, స్వర్ణ కమలాలు, 6న కొత్త పరిమళం, అగ్ని సంస్కారం, 7న థాంక్స్ ఫర్ ద పిఎం, ప్రేమతో నాన్న నాటికల్ని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖ రంగస్థల సంస్థలు ప్రదర్శిస్తా యని తెలిపారు. ఈ కార్యక్రమాలలో నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, పురపాలక చైర్పర్సన్ మాబున్నీసా, మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ దస్తగిరి రెడ్డి, దూరదర్శన్ మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆర్.అనంత పద్మనాభరావు, శ్రీ వెంకటేశ్వర వేదిక్ విశ్వవిద్యాలయ ఉపకులపతి సదాశివ మూర్తి, ద్రవిడ విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి ఆచార్య గంగిశెట్టి లక్ష్మీనారాయణ, రెండు తెలుగు రాష్ట్రాల నుండి ప్రముఖ రచయితలు, కవులు, రంగస్థల కళాకారులు పాల్గొంటారని తెలిపారు.

పురస్కారాల ప్రదానం : 6వ తేదీ 'సరిలేరు నీకెవ్వరు' విశిష్ట బాలసాహిత్య రచనా పురస్కారం కర్నూలుకు చెందిన డాక్టర్ హరికిషన్‌కు రూ. 25 వేల నగదు బహుమతి, 7వ తేదీ 'విశిష్ట సాహితీ మూర్తి జీవితకాల సాధన పురస్కారం' డాక్టర్ పల్లేటి లక్ష్మీ కులశేఖర్‌కు రూ.50 వేల నగదు పురస్కారం, 8వ తేదీ ప్రతిష్టాత్మక ప్రతిభా మూర్తి జీవితకాల సాధన పురస్కారం రూ. 1 లక్ష నగదు బహుమతి ప్రొద్దుటూరుకు చెందిన సాహితీవేత్త డాక్టర్ కోడూరు ప్రభాకర్ రెడ్డికి అందజేసి ఘనంగా సత్కరిస్తారు. పురస్కార గ్రహీతలు చేసిన సాహితీ, కళా కృషిపై 6, 7, 8వ తేదీల్లో ఉదయం 10 గంటలకు టౌన్ హాల్లో సాహితీ సమాలోచన సదస్సులు జరుగుతాయి. వివిధ పుస్తకావిష్కరణలు, 8వ తేదీ బహుమతి ప్రదానోత్సవంలో నాటక పోటీల విజేతలకు నగదు బహుమతులు, జ్ఞాపికలు అందజేస్తారు. ప్రదర్శించిన ప్రతి నాటికకు 25 వేల నగదు పారితోషికం అందిస్తారు. ఈ సమావేశంలో నిర్వాహక కమిటీ సభ్యులు ఎస్ఆర్ఎస్ ప్రసాద్, రవి ప్రకాష్, శ్రీకాంత్, కసెట్టి చంద్రశేఖర్, పసుపులేటి జనార్ధన్, ఎంపీ వి.రమణయ్య, అన్నెం శ్రీనివాసరెడ్డి, శేష ఫణి, సందీప్, శివరామిరెడ్డి, కొప్పుల ప్రసాద్, రామకష్టారెడ్డి, రత్నకుమార్, నాగేంద్ర, శంభు ప్రసాద్, నాగలింగేశ్వర రెడ్డి, పాల్గొన్నారు.

బలిజ, కాపు సేవాసమితి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాలలోని సమత విద్యానికేతన్‌లో బలిజ, కాపు సేవాసమితి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపకులు, గౌరవ సలహాదారుడు, కరుణామయ విద్యాసంస్థల చైర్మన్ దండే దస్తగిరి మాట్లాడుతూ సేవాసమితి ప్రారంభించిన అనతి కాలంలో ఆర్థికంగా వెనుకబడిన బలిజియులకు విద్యా, వైద్యం, ఉద్యోగాల కల్పనలో ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు. నంద్యాలలో ఉన్న బలిజ, కాపు సామాజిక వర్గం వారికి నూతన సంవత్సర క్యాలండర్ అందివ్వనున్నట్లు తెలిపారు. రవికిండర్ గార్డెన్ కరస్పాండెంట్, మునిసిపల్ కౌన్సిల్ సభ్యుడు పడకండ్ల సుబ్రమణ్యం మాట్లాడుతూ నూతన సంవత్సర క్యాలండర్‌ను ప్రతి ఒక్క సంఘీయుడు అందుకోవాలని, బలిజ, కాపు సేవాసమితి తరపున 2023లో కూడా గొప్ప కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. సేవాసమితి అధ్యక్షులు కొప్పుల సుబ్బా రెడ్డి మాట్లాడుతూ సుమారు 2500 క్యాలెండర్లను సంఘీయులకు అందివ్వనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దండే వెంకట నరేష్, సమత విద్యానికేతన్ హెడ్ మాస్టర్ బాలచంద్రుడు, బాల అకాడమీ కరస్పాండెంట్ మొపురి రవీంద్రనాథ్, కాశీగారి శ్రీనివాసులు, గాజుల రమణ, ఆదినారాయణ పాల్గొన్నారు.


2023 క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సమితి వ్యవస్థాపకులు దండే దస్తగిరి, ప్రధాన కార్యదర్శి దండే వెంకట నరేష్, సమత విద్యానికేతన్ హెచ్‌ఎం బాలచంద్రుడు, బాల అకాడమీ కరస్పాండెంట్ మొపురి రవీంద్రనాథ్ తదితరులు

ఐక్యతతోనే గిరిజనుల హక్కుల సాధన

- ఏ ఇతర కులాలనూ ఎస్‌టి జాబితాలో చేర్చొద్దు

- గిరిజన ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ తీర్మానం

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

రాష్ట్రంలో ఏ ఇతర కులాలను ఎస్టీ జాబితా చేర్చొద్దంటూ గిరిజన ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి ఎస్టీలకు రిజర్వేషన్లు పెరగలేదని, ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చితే గిరిజనులు తీవ్రంగా నష్టపోతారని అభిప్రాయపడ్డారు. ఆదివారం నంద్యాలలోని సూరజ్ హోటల్ ఫంక్షన్ హాల్‌లో గిరిజన ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో ఎపి గిరిజన ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మాట్లాడుతూ బోయ, వాల్మీకి, బెంతు, ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి వీల్లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ ను రద్దు చేయాలని కోరారు. ఏ ప్రభుత్వాలు వచ్చినా ఎస్టీల మీదే పడి వారి హక్కులను కాలరాసే విధంగా నిర్ణయాలు తీసుకోవడం దుర్మార్గమని అన్నారు. కాదని ప్రభుత్వం మొండికేస్తే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాముడు, బంజారా ధర్మసేన రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం నాయక్, జిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు బాలునాయక్, రాయలసీమ ఇన్చార్జి రవీంద్ర నాయక్, వైస్ ఎంపీపీ కోడావత్ శంకర్ నాయక్, జిపిఎస్ మండల అధ్యక్షుడు స్వామి నాయక్, దళిత గిరిజన సమాఖ్య, గిరిజన ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.


అభివాదం చేస్తున్న గిరిజన ప్రజాసంఘాల నేతలు

పద్మశాలీలు ఐక్యంగా రాజకీయాల్లో రాణించాలి

నంద్యాల : పద్మశాలీయులు అందరూ ఐకమత్యంగా మెలిగి రాజకీయంగా ముందుకు పోవాలని అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి తెలిపారు. ఆదివారం జంబులా పరమేశ్వరి దేవస్థానం కళ్యాణమండపంలో కర్నూలు జిల్లా పద్మశాలి సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా అధ్యక్షులు భీమనపల్లె వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పేదల అక్కాచెల్లెళ్లకు జీవనోపాధి కోసం సంక్రాంతి కానుకగా ఉచితంగా కుట్టు మిషన్లు ఇవ్వాలని సభాపక్షంగా తీర్మానించినట్లు చెప్పారు. ప్రధాన కార్యదర్శి గాజుల శంకర్ మాట్లాడుతూ ప్రతిభా పురస్కారానికి సహకరించిన కుల బాంధవులైన దాతలకు హృదయపూర్వకంగా నమస్సుమాంజలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వద్ది నరసింహులు, ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, రాయలసీమ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కొంకతి లక్ష్మీనారాయణ కోస్తాంధ్ర అధ్యక్షులు జీవీ నాగేశ్వరరావు, కడప జిల్లా అధ్యక్షులు సాయి వెంకట కష్ణ, కార్యదర్శిలో మద్దాల మోహన్, గుద్దేటి వెంకట రామయ్య, సాదు సూర్య నారాయణ, చెన్నా వెంకటేశ్వర్లు, పద్మశాలీయ కుల బాంధవులు దాదాపుగా 300 మంది పైగా పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలో ఏసుక్రీస్తు జన్మదినం పురస్కరించుకొని ఆదివారం క్రిస్టమస్ వేడుకలు వాడవాడలా క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల చర్చిలలోని చర్చి ఫాదర్లు తెల్లవారుజాము నుండి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రీస్తు పుట్టుక చారిత్రాత్మకంగా జరిగిందని పెద్ద బోధనం సీఎస్ఐ చర్చి ఫాదర్ రెవ.సంపత్ కుమార్ తెలిపారు. **సంజామల :** మండలంలోని సంజామల, గిద్దలూరు, పేరు సోమల, నొస్సం, ఆల్వ కొండ, ఆకుమల్ల, ముక్కమల్ల, కమలపురి గ్రామాలలోని చర్చిలలో క్రిస్మస్ పండుగను క్రిస్టియన్లు ఘనంగా జరుపుకున్నారు. **అవుకు :** మండలంలోని అన్ని గ్రామాలలో క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోనీ కోవెలకుంట్ల రోడ్డులో ఉన్న సిఎస్ఐ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు అవుకు జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి, పట్టణ మాజీ ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, దివంగత శాసన మండల సభ్యులు చల్లా భగీరథ్ రెడ్డి కుమారులు చల్లా రాజ్యాభిషేక్ రెడ్డి, జూనియర్ చల్లా రామకృష్ణారెడ్డిలు పాల్గొన్నారు. క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. **బండి ఆత్మకూర్ :** మండలంలోని క్రైస్తవులు క్రిస్టమస్ పండుగను పురస్కరించుకొని అన్ని చర్చిలలో ప్రార్థనలు చేశారు. మండల కేంద్రంలోని ఆర్సిఎం చర్చిలో ఫాదర్ ప్రవీణ్ కుమార్, ఏసన్న మినిస్ట్రీస్ చర్చిలో బ్రదర్ దయాకర్, సంత జుటూరు సిఎస్ఐ చర్చిలో పాస్టర్ ప్రసాద్ యేసు జననం గురించి వివరించారు. **పగిడ్యాల :** మండలంలోని ఆయ గ్రామాలలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఆయా చర్చీలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. **కొలిమిగుండ్ల :** మండలంలోని చర్చిలలో క్రిస్టియన్లు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొలిమిగుండ్ల ఎస్సీ కాలనీలో ఉన్న చర్చిలో, బెలుం, అంకిరెడ్డిపల్లె, కలవటాల, తుమ్మలపెంట గ్రామంలోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. **రుద్రవరం :** మండలంలోని పలు గ్రామాలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. రుద్రవరం తోపాటు పెద్ద కంబలూరు, చిన్న కంబలూరు, ఎల్లా వత్తుల, ఆలమూరు, కోటకొండ, బీరవోలు, చందలూరు, నరసాపురం, రెడ్డిపల్లి, ముత్తలూరు, మందలూరు, పేరూరు, తదితర గ్రామాలలో క్రైస్తవులు ఆదివారం అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. **పాములపాడు :** పాములపాడు మండలంలో ఘనంగా క్రిస్టమస్ పర్వదినాన్ని క్రిస్టియన్ సోదరులు నిర్వహించుకున్నారు. చర్చిలకు వెళ్లి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. క్రీస్తు పుట్టుక గురించి ఫాస్టర్లు ప్రసాద్ బాబు, సంసోన్, ఎఫ్రాలు సందేశాన్ని అందించారు. అనంతరం గ్రామాలలో ఆటల పోటీలు, కోలాటం వంటి కార్యక్రమాలను నిర్వహించుకున్నారు. **నందికొట్కూరు :** నందికొట్కూరు పట్టణంలోని ఏబీఎం పాలెంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. పాస్టర్ రేవ. ఇమ్మానియేలు ఏసుక్రీస్తు సందేశాన్ని తెలియజేశారు. అనంతరం చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు. ప్రెసిడెంట్ కే సంజన్న, వైస్ ప్రెసిడెంట్ బి శేఖర్, సెక్రెటరీ కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాటసాని నివాసంలో క్రిస్మస్ వేడుకలు

బనగానపల్లె : పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కేక్ కట్ చేసి నియోజకవర్గ క్రైస్తవ సోదర, సోదరీమణులందరికి క్రిస్మస్ శుభాకాంక్షలుతెలిపారు. కార్యక్రమంలో కంపమళ్ళ గ్రామ నాయకులు శ్రీరాముల అబ్రహం, శ్రీరాముల ప్రతాప్, బాల మద్దయ్య, యశ్వంత్,క్రాంతి కుమార్ లు పాల్గొన్నారు. అలాగే మండలంలో క్రిస్మస్ వేడుకలను క్రిస్టియన్ సోదరులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో, మదర్ తెరిసా చర్చిలో, కైప, అప్పలాపురం, టంగుటూరు, పలుకూరు, నందవరం, చిన్న రాజుపాలెం తండా, మండలంలోని వివిధ గ్రామాలలో చర్చిలలో క్రిస్టియన్ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

కైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతున్న చైర్మన్, సిపిఎం నాయకులు

ఆత్మకూర్ : ఆత్మకూరులో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చర్చిలలో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆత్మకూర్ మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ ఆసియా, సిపిఎం సీనియర్ నాయకులు ఎ.రాజశేఖర్, పట్టణ కార్యదర్శి రణధీర్, నాయకులు స్వాములు, రామ్ నాయక్, మహమ్మద్‌లు క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు.


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి


ఆత్మకూరులో చర్చిలో క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతున్న సిపిఎం నాయకులు ఎ.రాజశేఖర్ తదితరులు


చాగలమర్రిలో...


అవుకులో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి




నందికొట్కూరులో..


రుద్రవరంలో..